నేటి దినపత్రిక

18వ వసంతంలోకి..

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

శుక్రవారం 27 సెప్టెంబరు 2024 పేజీలు 8








# జనసేనలోకి కంది రవిశంకర్

### భారీ ర్యాలీతో మంగళగిరికి తరలివెళ్లిన రవిశంకర్, అభిమానులు

### అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో తీర్థం పుచ్చుకున్న రవిశంకర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్ జనసేన పార్టీలోకి చేరారు. గురువారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో తన ఇద్దరు కుమారులతో కలసి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా కప్పి జనసేనలోకి పవన్‌కళ్యాణ్ సాదరంగా ఆహ్వానం పలికారు. ముందుగా రవిప్రియ మాల్ నుంచి నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు. జనసేన పార్టీ శ్రేణులు, రవిశంకర్ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు చేశారు. భారీ కాన్వాయ్‌తో మంగళగిరి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో కంది రవి శంకర్ పార్టీ కండువా కప్పుకొని జనసేనలోకి చేరారు.

# నవంబర్ లోపు అర్హులందరికీ పింఛన్లు

### వంద రోజుల కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి

### దీపావళి నుంచి దీపం పథకం అమలుకు సన్నాహాలు

### ఇండస్ట్రీలో విద్యుత్ కొరత సమస్యని త్వరలోనే పరిష్కరిస్తాం

### 'ఇది మంచి ప్రభుత్వం'లో మంత్రి గొట్టిపాటి రవికుమార్

### ఆర్‌ఎల్ పురంలో సబ్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే బిఎన్



చీమకుర్తి, మేజర్‌న్యూస్ : నవంబర్ లోపు అర్హులందరికీ పింఛన్ అందించే దిశగా చంద్రబాబు నాయుడు సమాలోచనలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జగన్‌రెడ్డి రూ. వెయ్యి పింఛన్ పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని, అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు వెయ్యి పెంచి స్వయంగా పంపిణీ చేశారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని మంత్రి పేర్కొన్నారు. దీపావళి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా దీపం పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద మహిళలకు మూడు గ్యాస్ సిలీండర్లు ఉచితంగా ఇస్తామని ప్రకటించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చీమకుర్తి మండలంలోని ఆర్‌ఎల్‌పురం పంచాయతీలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సంతనూతలపాడు

మిగతా 3లో

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి పెద్దపీట

### సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

### బధిరుల సంకేత భాషా దినోత్సవ వేడుకల్లో మంత్రి డాక్టర్ స్వామి





ఒంగోలు, మేజర్‌న్యూస్: విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఒంగోలులోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన బధిరుల సంకేత భాషా దినోత్సవ వేడుకలు, జాతీయ దివ్యాం గుల ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా ఎంపిక చేయబడిన లబ్దిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వామి, కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిన హెలెన్ కెల్లర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 50 మంది విభిన్న ప్రతిభా వంతులకు ఎన్.హెచ్.ఎఫ్.డి.సి కింద 1.46 కోట్ల విలువ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బధిరుల సంకేత భాషా దినోత్సవ వేడుకలను బధిరుల ఆశ్రమ పాఠశాలలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి, వారి భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి జీవనప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేలా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క విభిన్న ప్రతిభా వంతులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గత 40 సంవత్సరాల క్రితమే బధిరుల కోసం దూరదర్శన్‌లో ప్రత్యేకంగా వార్తలు ప్రసారం అయ్యేవని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విభిన్న ప్రతిభావంతు లను క్రీడల్లో ప్రోత్సహించేలా, వారి ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు రాష్ట్రంలో

మిగతా 3లో



4 లో...



## అసాంఘిక కార్యకలాపాల కట్టడికి కఠిన చర్యలు: ఎస్పీ



8 లో...

## మాగుంట పార్వతమ్మకు కన్నీటి వీడ్కోలు

ప్రభుత్వ లాంఛనాలతో నెల్లూరులో అంత్యక్రియలు

ఘన నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు

## న్యాయ మిత్ర- జూనియర్ లాయర్ స్టైఫండ్ 10,000 అభినందనీయం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లోని జూనియర్ న్యాయవాదులు వృత్తిలో నిలదొక్కుకునేందుకు వారికి నెలకు 10,000 గౌరవ వేతనం ఇవ్వాలని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్య ప్రసాద్ అన్నారు. అలాగే బెంగళూరు, గోవాలో ఉన్న ప్రతిష్టాత్మక అంతర్జాతీయ న్యాయ కళాశాల యూనివర్సిటీ స్థాయిలో అమరావతిలో కూడా 100 ఎకరాలలో అంతర్జాతీయ కళాశాల ఏర్పాటుకు నిర్ణయం కూడా నాణ్యమైన న్యాయవిద్య అందుబాటులోనికి రావడమే కాకుండా రాష్ట్ర ప్రతిష్ట పెరగడానికి దోహద చేస్తాయి ఈ మంచి నిర్ణయాలు అమలు చేయనున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

## చిరస్మరణీయురాలు వెలగపూడి సరస్వతమ్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ప్రాంతంలో స్త్రీ విద్యవ్యాప్తి కి విశేషంగా కృషి చేసిన వారిలో అగ్రగణ్యులు వెలగపూడి సరస్వతమ్మ.1915లో ఆమె చే ప్రారంభించబడిన యువతి విద్యా నిలయం నేడు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధి చెందింది. దాని అభివృద్ధికి సరస్వతమ్మ తన జీవిత సర్వస్వాన్ని అర్పించారు. పట్టణం నడిబొడ్డున అర ఎకరం స్థలాన్ని ఆ విద్యా సంస్థకు విరాళంగా ఇచ్చారు. స్త్రీ జనాభివృద్ధికి ఆమె చేసిన కృషి అనన్య సామాన్యమైనది. సరస్వతమ్మ వర్థంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఎస్ ఎం జి జూనియర్ కళాశాల వద్దనున్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు రచయిత్రి చిల్లర భవానీ దేవి,ఉన్నత పాఠశాల హెచ్.ఎం రమాదేవి, ఉపాధ్యాయులు శ్రీదేవి, వెంకటేశ్వర రావు, శ్రీనివాసరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సలీమున్ కు టీడీపీ శ్రేణులు పరామర్శ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మరాజు ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కర్లపాలెం పంచాయతీ యం.వి. రాజుపాలెంకి సంబంధించిన షేక్ సలీమున్ ను కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూప తిరావు పరామర్శించారు .పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ విజయ, మాజీ ఎంపీటీసీ సుజాత,వెంకట రామరాజు, మంతెన సత్యంరాజు,పిట్టు చంద్రశేఖర్ రెడ్డి, బాపట్ల నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షులు బాలశంకర్ రెడ్డి ,కర్లపాలెం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు తదితరులు ఉన్నారు.

## మహిళ కార్యకర్తకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 24వ వార్డు కి చెందిన తెదేపా మహిళ కార్యకర్త ఇమ్మడిశెట్టి అలివేలు మంగమ్మ మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన , మాజీ కౌన్సిలర్ కుట్టుబోయున రమేష్.

# ప్రజా సంక్షేమమే ఓటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. బాపట్ల పట్టణం 20 వ వార్డు భీమావారిపాలెంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 27,768 ఓట్ల మెజారిటీలో గెలిపించిన నా బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. సంక్షోభం లోనూ సంక్షేమం అందిస్తూ ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుందని అన్నారు. సీఎం చంద్ర బాబు నాయుడు అనేక పథకాలను అమలు చేశార న్నారు. వృద్ధులకు అవ్వ తాతలకు పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే మొదటి నెల ఒక్కొక్క రికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయ డం దేశంలోనే తిరుగులేని చరిత్ర సృష్టించారన్నారు. మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందన్నారు. ఆర్.డి.ఓ రవీందర్, మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శివ లీలా, కమీషనర్ నిర్మల్ కుమార్ ,జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పట్టణ బీజేపి అద్యక్షులు మామిడి రమేష్, వార్డు తెలుగు దేశం పార్టీ ప్రెసిడెంట్ అందెల మల్లేశ్వరావు, జిట్టా ప్రమీలా రాణీ, కారుమూరి అంజనేష్, చివుకుల దుర్గా ప్రసాద్, శీలం శ్రీనివాసరావు, కొట్రా రామకృష్ణ, నాయకులు, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా ర్యాలీ



రేపల్లే, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు నాణ్యతలో జరిగిన అవకతకలకు నిరసనగా జనసేనని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయ చిత్త దీక్షకు మద్దతుగా గురువారం పట్టణములో ర్యాలీ నిర్వహించారు. జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆద్వర్యంలో పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న వినాయకుడి గుడి వద్ద నుండి ర్యాలీని ప్రారంభి ంచారు. మార్కెట్ సెంటర్ మీదుగా తాలూకా సెంటర్ నెహ్రూ విగ్రహం సెంటర్ నుండి, పద్మావతి సెంటర్ మీదుగా ఉప్పూడి రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడిపి నాయకులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ మతాలకు సంబంధించిన విశ్వాసాల పట్ల ప్రజలు గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని కోరారు. కూటమి ప్రభుత్వం మత విశ్వాసాలను గౌరవిస్తూ ఏ మతంపై మత విశ్వాసాలపై దాడులు జరిగిన పోరాడేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ర్యాలీలో బ్రాహ్మణ సంఘాలు, పూజారులు, ఆర్యవైశ్య సంఘాలు, విశ్వబ్రాహ్మణ సంఘాలు, జనసేన బిజెపి, టిడిపి, నాయకులుపాల్గొన్నారు

# ఏపీ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం వితరణ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామ పంచాయతీ శివారు పల్లిపాలెం లో విద్యార్థిని, విద్యార్థులకు బ్యాగులు,పుస్తకాలు, పెన్నులు,బిస్కెట్ ప్యాకెట్లు అందచేయడం జరిగిందని మండల విద్యాశాఖాధికారి ఎన్ దేవరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూవరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన విద్యార్థులకు సహాయ సహకారాలు ఈ కార్యక్రమం ద్వారా నిర్వహించడం జరిగిందని రాష్ట్రంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులందరి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం హర్షనీయమన్నారు.రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాట్లాడుతూ ఇప్పటివరకు 12 లంక గ్రామాల్లో 300 మంది విద్యార్థులకు లక్ష రూపాయల విలువ గలిగిన వస్తువులతొ సహాయ, సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కేబి పాలెం లో స్వచ్ఛత హి సేవా నిర్వహించిన తెదేపాశ్రేణులు




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కొండుబోట్ల వారి పాలెం లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, తెలుగు యువత అధ్యక్షుడు ఉమ్మారెడ్డి వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండలు, బూత్ ఇంచార్జ్ మార్పు ప్రతాప్, హెల్త్ ఇన్స్పెక్టర్, ఫీల్డ్ అసిస్టెంట్ వాసు, కె.బి పాలెం జిల్లా పరిషత్ స్కూల్ సిబ్బంది విద్యార్థులు, గ్రామ సచివాలయ అధికారులు తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. పల్లం సరోజిని మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ, చెట్లు పెంచవలసిన ఆవశ్యకత, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే నష్టం గురించి వివరించారు. 2047 కల్లా ఆంధ్ర ప్రదేశ్ దేశంలోనూ నెంబర్ వన్‌లో ఉండాలని కూటమి ప్రభుత్వం లో ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెంది నవ్యాంధ్రప్రదేశ్ గా అవతరించాలని అన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కై అవగాహన ర్యాలీ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా 10వ రోజు గురువారం కళాశాల ఆవరణ నుండి సాయి ప్యాలెస్ వరకు ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పిస్తు ర్యాలీని నిర్వహించారు. ఒక్క అడుగు స్వచ్ఛత వైపు,క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా, ప్లాస్టిక్ను నిషేధి ద్దాం అనే నినాదాలు చేస్తూ ఈ ర్యాలీని నిర్వహిం చారు. ర్యాలిలో భాగంగా దుకాణ యజమానులకు, ప్రజల కు ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే అనారోగములు గురించి వివరిం చారు. ప్లాస్టిక్ సంచులు ఉపయోగించడం వలన జరిగే సమస్యలు, ప్లాస్టిక్ అనేది ఆరోగ్యానికి హానికరం అని తెలిసేలా ప్లకార్డులు ప్రదర్శించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డా. విమల బీర, డా. బ్లెస్సి సాగర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎం సర్దార్ బేగ్ అధ్యక్షత వహించారు. డా. ఈ గౌతమి అసిస్టెంట్ ప్రొపెసర్, వ్యాయాయఉపాధ్యాయులు డా. ఫణీంద్ర కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నూతన స్టీల్ బెంచీలు ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విద్యార్థులు గురువులను గౌరవించి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని అన్నారు . బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ వి నిర్మల్ కుమార్. బాపట్ల పట్టణం ఏ వి వి ఉన్నత పాఠశాల నందు పూర్వ విద్యార్థుల సహకారంతో అందించిన నూతన స్టీల్ బెంచీలను ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు గురువులను గౌరవించి క్రమశిక్షణతో ఉన్నత స్థానాలు చేరుకోవాలన్నారు. పూర్వ విద్యార్థుల సహకారంతో నూతన బెంచీలు ఆవిష్కరించడం ప్రెసిడెంట్ గంగాధర్ రావు, నేను ఆర్థిక సహాయం చేయడం సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఈ పాఠశాలలో అభ్యసించి నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులకు కమిషనర్ స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. సత్యవతి, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, కమిటీ సభ్యులు ఎన్.వి దీక్షితులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెనుమర్రులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం వేమూరు మండలంలోని పెనుమర్రు గ్రామంలో మండల శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఈ సందర్భంగా బ్రోచర్లను ఇంటింటికి తిరిగి అందజే శారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొక్కిలిగడ్డ సుమతి,మాజీ సర్పంచ్ మన్నే పసి,ఈ ఓ పి ఆర్ డి శేఖర్,ఏపిఎం శోభన్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వీఆర్వో గాజుల జితేంద్ర సచివాలయ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై మాధవరావుని కలిసిన రంగసాయి యాదవ్




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన ఎస్సై కె.మాధవ రావుని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వ రంగసాయి యాదవ్ మర్యాదపూర్వ కంగా కలిసి మొక్కను బహుమతిగా ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రమేష్ రెడ్డి, శేషయ్య, మిట్టపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు గురుకృష్ణ, దాసరిపల్లి ప్రసాద్, ఐ టిడిపి యూనిట్ ఇంచార్జ్ ఎండ్లూరి అశోక్‌లు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి** విభిన్న ప్రతిభావంతుల కోసం విశాఖపట్నంలో 200 కోట్లతో 30 ఎకరాల్లో జాతీయ విభిన్న ప్రతిభావంతుల క్రీడల ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. బధిరులకు పదో తరగతి వరకు చదువు కోవడానికి ఒంగోలులో బధిరుల పాఠశాల వుందని, అలాగే ఇంటర్మీడియట్ చదువుకోవడానికి బాపట్లలో జూనియర్ కళాశాల వుందని, బధిరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తన కాళ్ళపై తాను నిలబడి జీవించేలా ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఈ సందర్భంగా మంత్రి, బధిరులను కోరారు. బధిరుల విద్యార్థులు ఎక్కువగా వుంటే అందుకనుగుణంగా అధ్యాపకులను నియమించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రతి సోమవారం మీ కోసం కార్యక్రమంలో బధిరుల సమస్యలు అధికారుల దృష్టికి సులువుగా తీసుకెళ్ళడానికి కలెక్టరేట్‌లోనూ ఎస్.పి కార్యాలయంలో ఒక అనువాదకులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ పద్ధతి రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో సుబ్బారెడ్డి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, చీమకుర్తి బధిరుల పాఠశాల కరస్పాండెంటు అంజిరెడ్డి, బధిరుల జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రాజేంద్ర, ఒంగోలు బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, ఎన్.హెచ్.ఎఫ్.డి.సి లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతమ్మకు టిడిపి నాయకులు ఘన నివాళి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు మాజీ యంపి మాగుంట పార్వతమ్మ భౌతికకాయనికి ముండ్లమూరు టిడిపి నేతలు నివాళ్ళు అర్పించారు. ఆమె మృతి జిల్లాకు తీరని లోటు టిడిపి నాయకులు అన్నారు. ఒంగోలు యంపి పార్వతమ్మ ఉన్నప్పుడు విశేషా సేవలు అందించారని అన్నారు. ఆమె భౌతిక కాయనికి టిడిపి నాయకులు గోరంట్ల రవి కుమార్‌తో కలసి టిడిపి నాయకులు బేతపూడి రామారావు, ముండ్లమూరు మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య నివాళ్ళు అర్పించారు.



# కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్నంగి గ్రామములో గురువారం ఇఓఆర్‌డి కొండపి రఘుబాబు అధ్యక్షతన ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మండవ జయంత్‌బాబు పాల్గొన్నారు. జయంత్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులలో ప్రజలకు అందించిన పాలన గురించి వివరించారు. గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు, గ్రామపంచాయతీలు బలోపేతం, పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి నివేశన స్థలము, దీపావళి పండుగ నుండి 3 సిలిండర్లు ఉచితం, అక్టోబర్ నుండి అర్హులకు పెన్షన్, రేషన్ కార్డులు మంజూరు గురించి తెలియజేశారు.

సభలో గ్రామస్థులు ఎక్కువ ఇళ్ల పట్టాలు, కరెంట్ మీటర్లు, బిసి కాలనీలో సైడ్ కాలువలు గురించి అడిగారు. ఈకార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు నారిపెద్ది అనిల్, తహసిల్దార్ సృజన్‌కుమార్, మాజీ ఎం.పీ.టీ.సి పొద వెంకటేశ్వర్లు, సీతారాంపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు మండవ గోపి చంద్, అన్నాబత్తిన శివకృష్ణ, అన్నాబత్తిన హనుమంతరావు, అన్నాబత్తిన సుబ్బయ్య, రాయపాటి శ్రీను, రాయపాటి హనుమంతరావు, బోడపాటి వీరాంజనే యులు, కుంచాల మురళి, సురేష్, కేతమల శ్రీను, రుపాస్, గ్రామస్థులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వాలు అత్యధికంగా చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభ్యత్వంతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలు చేయడానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని, జాతీయ అధ్యక్షులు జెపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి, జిల్లా అధ్యక్షులు పివి శివా రెడ్డి పిలుపు మేరకు గిద్దలూరు అసెంబ్లీలో అత్యధిక సభ్యత్వాలు చేయడం కోసం ప్రతి నాయకుడు పని చేయాలని కోరుకుంటున్నాను. అంతే కాకుండా రాష్ట్ర సభ్యత్వాలు జాతీయ నాయకత్వం నిర్ణయించిన ఒక కోటి చేయడంలో గిద్దలూరు అసెంబ్లీ ముందు వరసలో ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

## జాతీయ నాయకులను యువత గుర్తించాలి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని మక్కెన వారి పాలెం హిందూ ఎలిమెంటరీ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులకు జాతీయ నాయకుల ఫోటోలను బహుకరించారు జాతీయ నాయకుల ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని వక్తలు మాట్లాడారు ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ మక్కెన అంజయ్య వైస్ చైర్మన్ కొండమ్మ, నన్నపనేని అర్చన మెడికల్ షాపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్షిత మంచినీరు అందించాలి

**ఆర్‌డబ్ల్యూఎస్ డి ఇ లక్ష్మణ**

పొదిలి, మేజర్‌న్యూస్: ప్రజలకు రక్షిత మంచి నీరు అందించాలని ఆర్డబ్ల్యూఎస్ డీఈ లక్ష్మణ అన్నారు. గురువారం ఆయన స్థానిక ఎన్ఏపి పంప్ హౌస్ ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. నగర పంచాయతీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా నిత్యం రక్షిత మంచినీరు విడుదల చేయాలని సూచించారు.

కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి, టిడిపి మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మైనార్టీ నాయకులు ముల్లా ఖయ్యూం, వెంకట్రావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

THIS IS TO INFORM THAT **BHARAT PETROLEUM CORPORATION LTD** (BPCL) IS PROPOSING TO ESTABLISH A RETAIL OUTLET AT S.Y.NO 262-4B-1A, GUNDLAPALLI VILLAGE, MADDIPADU MANDAL, PRAKASAM DIST. ON NAVULURI SANJEEVARAO S/o NAVULURI VENKATESWARLU, RESIDENT OF KOTHAKOTA VILLAGE, N.G PADU MANDAL, PRAKASAM DISTRICT ON SITE ADMEASURING 4046.85 SQUARE MEATERS BOUNDED ON EAST SIDE 58.3 METERS NH 16 ROAD,SOUTH SIDE 70.0 METERS OWN LAND, WEST SIDE 58.4 METERS OWN LAND, NORTH SIDE 70.0 METERS KATTA ANANTHA LAKSHMI LAND.

IF ANY PERSONOR ENTITY (ORGANIZED OR UNORGANIZED) IS HAVING ANY RIGHT OR CLAIMIN ANY MANNER OVER THE SAID PROPERTY, THE SAME MAY BE INTIMATED TO THE UNDERSIGNED AT THE BELOW MENTIONED ADDRESS ALONG WITH RELEVENT ABD NECESSARY TITLE DOCUMENTS TO SUPPORT THEIR CLAIM WITH IN 10 DAYS FROM TODAY.

**FORCONTACT:**
**TERRITORY MANAGER (RETAIL) VIJAYAWADA**
**BHARAT PETROLEUM CORPORATION LIMITED**
**KONDAPALLI DEPOT (TOP) PINAPAKA**
**VILLAGE AND POST VIJAYAWADA 521228.**
**ANDHRAPRADESH. Cell: 9440284138**


# నవంబర్ లోపు అర్హులందరికీ పింఛన్లు

**మొదటి పేజీ తరువాయి** ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ పర్యటించారు. ఆర్‌ఎల్ పురంలోని కొత్తగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్‌ను స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లా డుతూ చీమకుర్తి పరిసర ప్రాంతాల్లో ఇండస్ట్రీలో విద్యుత్ కొరత సమస్యని త్వరలోనే పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సైతం నాణ్యమైన విద్యుత్ అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. వంద రోజుల్లో ఏం చేశామని ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు. వంద రోజుల్లో నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ప్రకటించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ వంద రోజుల్లోనే రైతుల మెడకు ఉరి దాడులా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని పేర్కొన్నారు. పింఛన్‌ను వెయ్యి రూపాయిలు పెంచామని చెప్పారు. దీనితో



పాటు అనుకోకుండా ముంచెత్తిన వరదలను కూడా సమర్థవంతంగా ఎదుర్కొనకలిగామని వివరించారు. గత ప్రభుత్వం నిర్వాకం కారణంగానే వరదలు ముంచెత్తినట్లు విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో ఏ ప్రాజెక్టుకు సరిపడా నిధులు కేటాయించిన దాఖలాలు లేవని తెలిపారు. స్థానికంగా ఉన్న గుండ్లకమ్మ ప్రాజెక్టును మెయింటెనెన్స్ పనులు చేయకవడం కారణంగానే గేట్లు కొట్టుకుపోయాయని మండిపడ్డారు. మనం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గుండ్లకమ్మకు నిధులు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు అగ్గిరామయ్య, టిడిపి యువ నాయకులు పమిడి రవితేజ, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో రాఘవేంద్ర, మండల, నాయకులు, కార్య కర్తలు, పాల్గొన్నారు.


**PUBLIC NOTEICE**

THIS IS TO INFORM THAT BHARAT PETROLEUM CORPORATION LTD (BPCL) IS PROPOSING TO ESTABLISH A RETAIL OUTLET AT S.Y.NO 262-4B-1A, GUNDLAPALLI VILLAGE, MADDI PADU MANDAL, PRAKASAM DIST. ON NAVULURI SANJEEVA RAO S/O NAVULURI VENKATESWARLU, RESIDENT OF KOTHA KOTA VILLAGE, N.G. PADU MANDAL, PRAKASAM DISTRICT ON SITE ADMEASURING 4046.85 SQUARE MEA TERS BOUNDED ON EAST SIDE 58.3 METERS NH-16 ROAD, SOUTH SIDE 70.0 METERS OWN LAND, WEST SIDE 58.4 METERS OWN LAND, NORTH SIDE 70.0 METERS KATTA ANANTHA LAKS HMI LAND.IF ANY PERSONOR ENTITY (ORGANIZED OR UNORGANIZED) IS HAVING ANY RIGHT OR CLAIMIN ANY MANNER OVER THE SAID PROPERTY. THE SAME MAY BE INTIMATED TO THEUNDERSIG NED AT THE BELOW MENTIONED ADDRESS ALONG WITH RELEVENT ABD NECESSARY TITLE DOCUMENTS TO SUPPORT THEIR CLAIM WITH IN 10 DAYS FROM TODAY

FORCONTACT:
**TERRITORY MANAGER (RETAIL)**
VIJAYAWADA BHARAT PETROLEUM CORPORATION LIMITED
KONDAPALLI DEPOT (TOP) PINAPAKA VILLAGE AND POST
VIJAYAWADA521228.ANDHRAPRADESH **9440284138**






## ఆపదలో ఆపద్భందువు
# ముఖ్యమంత్రి సహాయనిధి: మంత్రి గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆపదలో ఆపద్భందువు ముఖ్య మంత్రి సహాయనిధి అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవి కుమార్ అన్నారు. చిలకలూరిపేట లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన ముందస్తు అనుమతి పత్రాల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది.వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది నుంచి ప్రభుత్వం అంది స్తున్న నగదును అద్దంకి నియోజకవర్గంలోని ఐదుగురు లబ్ధిదారులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అందజే శారు. అద్దంకి నియోజకవర్గంలోని కుంకుబాడు గ్రామా నికి చెందిన అనపర్తి మరిదమ్ అనారోగ్యంతో విజయ వాడలోని మణిపాల్ హాస్పిటల్ లో చేరారు. వైద్య పరీ క్షలు నిర్వహించిన అనంతరం వైద్యులు లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయాలని సూచించారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి సీఎం సహాయ నిధికి లేఖ రాసి రూ.15 లక్షల నిధులను మంజూరు చేయించారు. అదేవిధంగా పంగులూరు మండలం నాన్న వారి పాలెం కు చెందిన రావిపాటి వీరాంజనేయులు మోకాలు శస్త్ర చికిత్స కొరకు 2,17,200, బల్లికురవకు చెందిన పెంట్యాల సుబ్బారావు మోకాలు శాస్త్ర చికిత్స కొరకు 2,17,200, సంతమా గులూరు మండలం చవిటి పాలెం గ్రామానికి చెందిన రావూరి అరవింద్ డిస్క్ ఆపరేషన్ కొరకు 2,50,000, అల్సర్ సమస్యతో బాధపడుతున్న తంగేడు మల్లి గ్రామా నికి చెందిన మర్లపాటి వీరాంజనేయులు కు నాలుగు లక్షల చొప్పున మొత్తం 5గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 25,84,400 ముందస్తు అను మతి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

# ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తాం

- చెప్పినవన్నీ చేసి చూపిస్తాం
- ‘ ఇది మంచి ప్రభుత్వం’లో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్నీ హామీలను నెరవేర్చి తీరుతామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఘంటాపథంగా తెలిపారు. ‘ఇది మంచి ప్రభుత్వం’ కార్యక్రమంలో భాగంగా 7వ రోజు గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గోన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న దుష్ట పాలనను అంతమోందించి అధికారంలోకి వచ్చిన చంద్రన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతీ కార్యక్రమాన్ని చేసి చూపిస్తామని, మనది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజల మన్ననలు పొంది ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో ముందుకు పాలన సాగిస్తున్నామ న్నారు. ప్రజావేదికలో ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరిం చి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, లక్ష్మిదేవి, ఉపస ర్పంచ్ కడియం శేషగిరి, స్థానిక నాయకులు బొమ్మినేని వెంకటేశ్వర్లు, గంజి వీరయ్య, శివపురం మురళీ, బీసీ నాయకులు బైలడుగు బాలయ్య, మాజీ సర్పంచులు ముచ్చుకుంట్ల రామ సుబ్బయ్య, బోధనబోయిన గోపాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి నరసింహులు, మండల ఎంపీడీఓ, మండల ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు, ఏమ్మార్వో ఆంజనేయరెడ్డి, మండల అధికారులు, మరియు నాయకులు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

# ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం

### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ‘ఇది మంచి ప్రభుత్వం’ కార్యక్రమంలో మార్కాపురం పట్టణంలోని 31వ వార్డులో రాజ్యలక్ష్మి కాలనీలో పాల్గొ న్నారు. కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యుల వారికి మహిళలు రోడ్డు ప్రక్కన నిలబడి పూల వర్షం కురిపి ంచారు. ఈ సందర్భంగా శాసనసభ్యుల వారు మాట్లాడు తూ ఈ ప్రాంతం ఒకప్పుడు చాలా వెనుకబడి ఉండేదని కానీ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ ప్రాం తాన్ని కొంతమేర అభివృద్ధి చేయగలిగామని వచ్చే ఐదు సంవత్సరంలలో ఈ ప్రాంతంలో సిమెంట్ రోడ్లు, మురు గు కాలువలు పూర్తిగా అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు పీడ కలలా మారిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని, ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నా క్యాంటీన్ పునరుద్ధరించామని గుర్తు చేశారు. ఇటీవల విజయవాడలో సంబంధించిన వరదలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, మంత్రులు, శాసనసభ్యులు రేయి పగళ్ళు కష్టపడి తిరిగి విజయవాడ నగరాన్ని ఒక గాడిలో పెట్టగలిగామని అన్నారు. ఈ సందర్భంగా వేదికపై స్వర్ణాంధ్ర 2047 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, తెలుగుదేశం నాయకులు, వార్డు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# మాగుంట పార్వతమ్మకి టీడీపీ శ్రేణులు నివాళి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: నెల్లూరులోని మాగుంట స్వగృ హంలో కీ.శే.మాగుంట పార్వతమ్మ భౌతిక కాయా నికి తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు ఎమ్.రమేష్ బాబులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎస్కే కాలేషావలి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, బిసి సెల్ నాయకులు పిన్నిక రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్.వెంకట్రావు, గుంటి గంగ భవాని చైర్మన్ కే.గురుబ్రహ్మం, వై.కాశిరెడ్డి, డాక్టర్ చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో శాసనసభ్యులు



కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఓగూరు గ్రామంలో ఒంగోలు డైరీ మాజీ చైర్మన్,పార్టీ సీనియర్ నాయకుడు చల్లా శ్రీనివాసరావు తల్లి లక్షమ్మ దశదిన కర్మకు, కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని చుట్టు గుంటలో పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పార్టీ సీని యర్ నాయకుడు కంద్రా మాల్యాద్రి తండ్రి సోమయ్య దశదినకర్మకు హాజరైన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య, ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్య క్షులు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఇతర ప్రముఖులు గురువారం హాజరై నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షు లు దామా మల్లేశ్వరరావు,కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పలువురు టీడీపీ నాయకులు హాజరయ్యారు.

# ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌కు బుద్ధి రాలేదు

- చిత్తశుద్ధి ఉంటే తిరుమల పర్యటనను రద్దు చేసుకోవాలి
- మీడియాతో టిడిపి సీనియర్ నేత వర్ల రామయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓటమి తట్టుకోలేక జగన్మోహ న్‌రెడ్డి ఇష్టమెచ్చినట్లు మాట్లాడుతున్నట్లు, ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా, జగన్‌కు బుద్ధి రాలేదని టిడిపి సీనియర్ నాయకులు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఒంగోలులో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైసిపి ఐదేళ్ళల్లో పాలనలో తిరుమల విశిష్టతను, పవిత్ర ను దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరు మల విషయాన్ని కూడా రాజకీయం చేయాలని చూడ టం సిగ్గు చేటన్నారు. హిందువుల మనోభావాలను దిబ్బ తీసిన లడ్డీ కల్తీ దోషులను కఠినంగా శిక్షించాలని కోరా రు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే తిరుమల పర్యటనను రద్దు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

# జిల్లా పోలీసు అధికారులతో సమావేశం




బాపట్ల, మేజర్‌న్యూస్: అసాంఘిక కార్యకలాపాల కట్టడికి కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 26న గురువారం స్థానిక ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. గంజాయి, ఎస్సీ ఎస్టీ, మిస్సింగ్ కేసులు, మహిళా సంబంధిత నేరాలు ఫోక్సో కేసులు, దొంగతనాలు, తీవ్రమైన నేరాలు, రౌడీ షీటర్లు పాత నేరస్తులపై నిఘా, పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్ లు, రోడ్డు ప్రమాదాలు, సీసీ కెమె రాల ఏర్పాటు సంబంధిత అంశాల గురించి సమీక్షిం చారు. వివరాలను స్క్రీన్ పై ప్రదర్శిస్తూ సంబంధిత అధికారుల నుండి కేసు వివరాలను, దర్యాప్తు చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకొని కేసు ఫైల్స్ ను పరిశీలించారు. గతవారం జరిగిన లోక్ అదా లత్ లో రాజీమార్గం ద్వారా ఎక్కువ కేసులు పరిష్కరిం చిన బాపట్ల పట్టణ సీఐ జానీ అహ్మద్ కి, నేరాలు ఛేదిం చడంలో విశేష కృషి చేసిన ఇతర పోలీస్ అధికారు లు,సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, బాపట్ల డిఎస్పి జి.రామాంజ నేయులు, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, ఏఆర్ డిఎస్పి ఎస్.చంద్రమోహన్, ఎస్.బి సిఐ జి.నారాయణ, డిసిఆర్బి సీఐ బాల మురళీకృష్ణ, జిల్లాలోని సిఐలు, అర్.ఐ లు, ఎస్ఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేస్‌లో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ పాలిటెక్నిక్ కళాశా లలో సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని విద్యా ర్థులకు జియో టెక్నాలజీ ప్రాముఖ్యతను, దాని వలన కలిగే ప్రయోజనాల గురించి తెలియ జేయుటకు ముఖ్య అతిథి గా ఏం.దుర్గ ప్రసాద్ విద్యార్థులకు వివరిం చారు. జియో టెక్నాలజీ ద్వారా ఎక్కువ ఉద్యోగ అవకా శాలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అవకాశాలు ఈ జియో టెక్నాలజీ ద్వారా పొందవచ్చు నని తెలియజేశారు. విద్యా ర్థిని విద్యార్థులకు ప్రాక్టికల్‌గా ఎక్సపెర్మెంట్ చేసి వివరిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ యం. శ్రీధర్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి.కోటిరెడ్డి, పేస్ కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.కె. మూ ర్తి, డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కె.రూప అక్కేష్, సివిల్ ఉపాధిపతి కె.సౌం దర్య, కోర్డినేటర్ బి.వర్మ పాల్గొని విజవంతం చేశారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు ఎంపిక



టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా స్థాయి ఆట ల పోటీలకు టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థిని విద్యార్థులు ఎన్నికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ ఎన్.అరుణ తెలిపారు. గురువారం సింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొండేపి నియోజకవర్గస్థాయి వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడలలో పది మంది విద్యార్థిని, విద్యార్థులు విజేతలై జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎన్నికైనట్లు పిడి అరుణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి ప్రభ, ఉపాధ్యాయులు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థి ని విద్యార్థులను అభినందించారు.

# పేదరికం లేని సమాజమే కూటమి లక్ష్యం

## గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: నవ్యాంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కల అని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. గురువారం దర్శి టౌన్, క్రిస్టియన్ పాలెంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొని స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు సంబంధించిన గోడపత్రికలను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆవిష్కరించారు. జగన్‌రెడ్డి అరాచకాల నుంచి బయటపడ్డామనే సంతోషంలో ఉన్న సామాన్యులను కష్టం ఎరగని స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు నడిపించడమే తమ కూటమిప్రభుత్వం ధ్యేయమన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా దర్శి టౌన్‌లోని క్రిస్టియన్ పాలెం పాల్గొన్నారు. వారితో కనిగిరి ఆర్‌డిఓ పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల తహసీల్దార్ శ్రవణ్ కుమార్, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, తదితర అధికారులు ప్రజా





నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా డా.లక్ష్మీ మాట్లాడుతూ దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా మన ఐదేళ్ల కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మీకు మాటిస్తున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో దర్శిలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, పార్కుల అభివృద్ధి, విద్యుదీకరణ వంటి సదుపాయాలను కల్పించే ఒక కార్యాచరణతో మన ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అభివృద్ధి ఫలాలన్ని ప్రజలకే దక్కాలని, పేదల కష్టాలు పోవాలి, పేదరికం లేని రాష్ట్రంగా, కుటుంబంగా తయారుచేయాలన్నదే చంద్రబాబు, పవన్ కల్యాణ్ కల అని వెల్లడించారు. 2047 నాటికి దేశంలో ఏపీ నంబర్ వన్ స్థానంలో ఉండాలని కోరుకున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్ర బాబు అని గర్వంగా చెబుతున్నానన్నారు. పిల్లలకు మంచి ఉన్నతమైన భవిష్యత్తు ఇవ్వాలనే ముందు చూపున్న నాయకుడు ఈ దేశానికి, రాష్ట్రానికి అవసర మని ప్రజలంతా ఆలోచించాలని చంద్రబాబు కోరుకుంటున్నారని తెలిపారు. తదుపరి మెప్మా అర్బన్ మార్కెట్ డ్వాక్రా గ్రూప్ వారు ఏర్పాటు చేసిన స్టాల్‌ని డా.గొట్టిపాటి లక్ష్మీ పరిశీలించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని, దర్శిలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఒంగోలును సుందరంగా అభివృద్ధి చేస్తా

- 100 రోజు పాలనపై ప్రజలంతా సంతృప్తి
- అర్హులందరికి ప్రభుత అభివృద్ధి, సంక్షేమ పథకాలు
- 30వ డివిజన్‌లో 'ఇది మంచి ప్రభుత్వం'లో ఎమ్మెల్యే దామచర్ల




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఒంగోలు నగరాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. నగరంలోని 30వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కూటమి 100 రోజుల పరిపాలనపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చుతున్నాయన్నారు. అర్హులందరికి ప్రభుత్వం పథకాలు అందిస్తున్నామన్నారు. ఒంగోలు నగరాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, టిడిపి నాయకులు రాజ్ విమల్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు రూ.10116లు విరాళం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అన్న క్యాంటీన్ నిర్వహణకు బేస్తవారిపేటకు చెందిన బనగానపల్లె బాబులయ్య, తన వంతు సహకారంగా రూ.10,116లు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో దూదేకుల ఆదాము, పెద్ద ఎల్‌కెటి, డీకే, దూదేకుల చిన్న ఖాదరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూకసానికి అభినందనలు వెల్లువ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డ్ చైర్మన్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీకి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ నూకసాని బాలాజీని పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలను నూకసాని తెలియజేశారు.

## దిబ్బల రోడ్‌లోని పార్క్ పనులను పూర్తి చేయాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 48వ డివిజన్ దిబ్బల రోడ్డులోని పార్కును సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించినది. పార్కును ప్రారంభించకపోవడాన్ని నిరసన తెలిపారు. పార్కు పనులు మొదలుపెట్టి ఎనిమిది నెలల కావస్తున్నా ఇంకా పూర్తి చేయలేదు. ఈ పార్క్ వల్ల మూడు డివిజన్లు ప్రజలువాకింగ్ జిమ్ చేసే అవకాశం ఉంది. ఇప్పుడు రంగారాయుడు చెరు వుకు వెళ్ళవలసి వస్తుంది. కాంట్రాక్టర్ లోపల జిమ్ పరికరాలు అమర్చలేదు. వాటిని అమర్చే మిగిలిన కొరవ పనులను పూర్తి చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. నగరపాలక సంస్థ పాలకవర్గం అధికారులు పట్టించుకోని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు లేకపోతే పాడుబడి పోయే ప్రమాదం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, శాఖా కార్యదర్శులు జీ.బీష్మాచారి, జి.ఆదిలక్ష్మి, నాయకులు డి.ఏడుకొండలు, పాపని, సుబ్బారావు, కే.రాజేశ్వరి, యన్.ఇంద్రజ్యోతి పాల్గొన్నారు.

### నేడు రామచంద్ర యాదవ్ తిరుమల యాత్రను

## జయప్రదం చేయాలి: మిరియం



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ తిరుమల పరిరక్షణ పాదయాత్రను ఈ నెల 27వ తేదీ నాడు పుంగనూరు నుండి పాదయాత్రగా తిరుమల వరకు పాదయాత్ర చేస్తున్న సందర్భ ంగా భక్తులందరూ పాల్గొని పాదయా త్రను జయప్రదం చేయాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదాలు కల్తీ జరిగిందని జరుగుతున్న ప్రచారంపై విచారణ జరిపి దానికి బాధ్యులు అయినటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రామచంద్ర యాదవ్ చేస్తున్న పాదయాత్ర గొప్ప పరిణామం అని శ్రీనివాసులు తెలిపారు.

## యూపీఐ మిషన్ ద్వారా ఆర్జిత సేవా రుసుముల చెల్లింపునకు శ్రీకారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం యూపీఐ మిషన్ ద్వారా ఆర్జిత సేవల రుసుం చెల్లింపు విధానానికి శ్రీకారం చుట్టినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి,కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణా రావు వెల్లడించారు. గురువారం శ్రీగిరి ఆలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో యూపీఐ మిషన్ ద్వారా నగదు చెల్లింపు ప్రక్రియ గురించి వారు భక్తులకు వివరించారు. భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మి కుమారి, ఆలయ అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు. శ్రీగిరి శ్రీ వేంకటే శ్వర స్వామి వారి ఆలయంలో అక్టోబర్ 3 నుండి 12వ తేదీ వరకు జరిగే శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు కోరారు.



## నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పందిళ్ళపల్లిలో చీరాల నియోజక వర్గ స్థాయి ఆటల పోటీలు చీరాల డివిజన్ డిప్యూటీ డిఈఓ అబ్బరాజు శ్రీనివాసరావు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ తో అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఆటలు ఎంతగానో తోడ్పడతాయని, అందుకోసం వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతిరోజూ ఒక గంట సమయం విద్యార్థినీ, విద్యార్థులకు ఆటలలో, యోగాసనాలలో శిక్షణ ఇవ్వాలని అన్నారు. తరువాత ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారులు నక్కల అర్జునరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆటల తో పాటు చదువులో కూడా ప్రతిభ కనబరిచినట్లయితే శారీరక, మానసిక వికాసంతో పాటు జీవితంలో ఉద్యో గ భద్రతకు కూడా అవకాశం ఉంటుంది అని, అందు కు తానే సాక్ష్యమని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎస్.పురు షోత్తమరావు, ఎస్.ఎమ్.సి చైర్మన్ చెరుకూరి రాంబా బు, పూర్వ విద్యార్థుల సంఘం తరపున ఊటుకూరి శ్రీమన్నారాయణ, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకా రులు పిచ్చుక నాగరాజు,



జాతీయ స్థాయి అథ్లెట్ ప్రదీప్ నాయుడు, స్థానిక హెచ్ ఎమ్. శేఖరారావు, అక్కాయపాలెం హెచ్ఎం భవనం బద్రిరెడ్డి, వేటపాలెం హెచ్ ఎంవి. ఫణి సత్యన్నారాయణ, కొత్తపేట హెచ్.ఎం జి.శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఆటల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా చీరాల నియోజ కవర్గంలోని చీరాల, వేటపాలెం మండల విద్యార్థినీ విద్యార్థులకు సంయుక్తంగా అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్, యోగా, వాలీబాల్, కబడ్డీ,ఖోఖో, చెస్ పోటీలను నిర్వహించడం జరిగింది. అథ్లెటిక్స్ అండర్ ౦14 విభాగంలో బాలికలు 100మీ, 200మీ, 400మీ, 600మీ, 4లి 100మీ రిలే, షాట్ పుట్ లలో వేటపాలెం మండలం బాలికలు ప్రథమ స్థానాన్ని గెలుచుకోవడం జరిగింది. డిస్కస్ త్రో చీరాల మండలం గెలుచుకుంది. అండర్ 17 విభాగంలో బాలికలు 100మీ, 200మీ, 400మీ, 800మీ, 4100మీ, 1500మీ, 3000మీ, లాంగ్ జంప్, షాట్ పుట్, జావెలిన్ త్రోలో వేటపాలెం మండలం బాలికలు ప్రథమ స్థానాన్ని గెలుచుకోవడం జరిగింది.
డిస్కస్ త్రోను చీరాల మండలం గెలుచుకుంది. అండర్ 14 బాలుర విభాగంలో 200మీ, 400మీ, 600మీ, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రోలో వేటపాలెం మండలం బాలురు ప్రథమ స్థానాన్ని గెలుచుకోవడం జరిగింది. 100మీ పరుగు పందెంను చీరాల మండలం గెలుచుకుంది. అలానే అండర్ 17 బాలుర విభాగంలో 100మీ, 200మీ, 400మీ, 800మీ, హైజంప్, ట్రిపుల్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రోలో వేటపాలెం మండలం బాలురు ప్రథమ స్థానాన్ని గెలుచుకోవడం జరిగింది. తరువాత జిల్లా స్థాయికి ఎంపికయిన బాల, బాలికలకు వ్యాయామ ఉపాధ్యాయులు అందరు కలిసి జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచేందుకు అవసరమైన సూచనలు ఇచ్చారు. చివరిగా వ్యాయామఉపాధ్యాయులు అందరు కలసి స్థానిక హెచ్ఎమ్ ఎమ్.శేఖరరావును, స్థానిక పి.డి.లు కె.నాగేశ్వర రావు, టి.వెంకటేశ్వర్లును, స్టాఫ్ సెక్రటరీ బి.మోహనరావును శాలువా, బొకేలతో సత్కరించారు.

## పార్వతమ్మకు ఎమ్మెల్యే ఇంటూరి నివాళి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నెల్లూరులో గురువారం ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్వతమ్మ కుటుంబసభ్యులు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని కలిసి సానుభూతి తెలిపారు.

## దమ్మన్నవారిపాలెంలో ప్రాయశ్చిత్త పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం అప విత్రం చోటుచేసుకుందని జనసైనికులు పూజలు చేపట్టారు. దీని నుంచి స్వామి  వారి అనుగ్రహం కోసం దమ్మన్న వారి పాలెం గ్రామంలో గల కోదండ రామాల యంలో గ్రామ జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్వామి వారికి క్షమాపణలు చెప్పుకొని 108 సార్లు ఓం నమో వెంకటేశా య అనే మంత్రాన్ని పటించటం జరిగింది. ఈ కార్యక్రమ ంలో జనసేన నాయకులు మాడసాని బాలాజీ గొట్టిపాటి శ్రీకృష్ణ చిల కల సురేంద్ర కామిశెట్టి సాయి విశ్వహి ందూ పరిషత్ బాపట్ల కార్యదర్శి రజని, మాడసాని శివ నాగేశ్వర రావు మైల శివ య్య చింతల లక్ష్మణరావు మైల శ్రీహరి మతి రామకృష్ణ మాడసాని శ్రీనివాసరావు ఇమడబతున్ని రేఖ మాడసాని సీతమ్మ అలపర్తి శాంతి మైల మంగమ్మ మాడ సాని పద్మావతి పెద్ద ఎత్తున గ్రామస్తులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## బాపట్ల పురవీధుల్లో 9వ రోజు కొనసాగిన స్వచ్ఛత హి సేవా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:  కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమము బాపట్ల జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ జె. వెంకట మురళి ఆదేశాలతో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దిశా నిర్దేశంతో బాపట్ల మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్  ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1 వరకు జరిగే స్వచ్ఛత హీ సేవ 2024 షెడ్యూల్లో భాగంగా 9వ రోజు 19, 21 వార్డు లలో రోడ్లను, డ్రైనేజీలను శుభ్రపరచి వార్డు ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలను వేరు చేయడం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆటో సౌకర్యం కల్పించడంపై అభినందనలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని గిరిజన గూడెం అయినబయన్న స్వామి గూడెం నుండి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, చిన్న దోర్నాలకు 5కిమీ కాలినడకన నడిచి వస్తున్నా విద్యార్థులకు ఆర్‌డిటి వారి సహకారంతో ఆటో సౌకర్యం కల్పించుటకు కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులుని బయన్న స్వామి గూడెం ఇటిటి ప్రెసిడెంట్ దాసరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల చైర్మన్ సుబ్బారావు, గూడెం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణకు పాల్పడితే కఠిన చర్యలు



రేపల్లే, మేజర్‌న్యూస్: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో హేల షారోన్ అధికారులను ఆదేశించారు. గురువారం వివిధ శాఖల అధికారులతో  సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆర్డీఓ హేల షారోన్ మాట్లాడుతూ ప్రభుత్వ నూతన ఇసుక విధానం అమలులోనికి వచ్చేంతవరకు నదీ పరీవాహక ప్రాంతాల్లో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే ఇసుక తవ్వకాలు జరిపే రీచ్‌ల సమీపంలో పోలీసు, రెవిన్యూ అధికారులతో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ఏడు చెక్ పోస్టులను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసామని చెప్పారు. గతంలో ఇసుక తవ్వకాలు జరిపే రీచ్ ల వద్ద అధికారులను పెట్టేవారని, ప్రస్తుతం అం దుకు భిన్నంగా ఇసుక తరలించే ముఖ్య రోడ్లు కూడళ్లలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అక్టోబర్ 15 తర్వాత కొల్లూరు మండలం గాజులంక, జువ్వలపాలెం గ్రామాలలో రెండు రీచ్ లకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు. వరదల కారణంగా ఇసుక గుట్టలు అధిక ంగా కుట్టుకొని రావడం చేత రానున్న రోజుల్లో మరికొన్ని రీచ్ ల ఏర్పాటు కు అధికారులు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఇప్ప టికే ఇసుక తరలించే వారికి పోలీసు వారు అవగాహన కల్పి స్తున్నట్లు చెప్పారు. అక్రమ ఇసుక రవాణా అరికట్టేం దుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు కార్యక్రమం లో రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, వీఆర్వోలు, పంచాయతీరాజ్ పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నూర్‌బాషా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దూదేకుల మస్తానయ్య



మార్కాపురం, మేజర్‌న్యూస్: గత సోమవారం జరిగిన రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి అందుకు 100 కోట్ల రూపాయల నిధులను ఏర్పాటు చేస్తానని చెప్పడం అభినందనీయమని రాష్ట్ర నూరు భాషా సంఘం ఉపాధ్యక్షులు దూదేకుల మస్తానయ్య సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మస్తానయ్య కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర నూర్‌బాషా సంఘం తరపున సీఎం చంద్రబాబుకు, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి ఎం.డి.ఫరూక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పటినుండో ఎదురుచూస్తున్న నూర్‌బాషా సంఘం కార్పొరేషన్ ఏర్పాటుకు వచ్చే క్యాబినెట్ సమావేశంలోనే ఆమోదం పొందుతుందని తెలియజేయడం శుభ పరిణామమని, నూర్‌బాషాలైన దూదేకుల కులస్తులను చంద్ర బాబు గౌరవించడం అనేది హర్శించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాషా సంఘం పట్టణ అధ్యక్షులు డి.పెద్ద హుస్సేన్, డివిజన్ అధ్యక్షులు దూదేకుల కాసిం, డివిజన్ కార్యదర్శి డి.గురవయ్య, మార్కాపురం పట్టణ సంఘం సభ్యులు డి.కాసిం, డి.బాబు, డి.వలి, పాల్గొన్నారు.

## పీసీసీ ప్రధాన కార్యదర్శిగా తాడికొండ వెంకటేశ్వరరావు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వేమూరు నియోజకవర్గం చావలి గ్రామానికి  చెందిన తాడికొండ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు.ఈ మేరకుగురువారం పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల నుంచి నియామక పత్రాలు అందుకున్నారు, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక నాయకునిగా గత కొంతకాలం నుంచి పనిచేస్తున్న తాడికొండ వెంకటేశ్వరరావు గతంలో పిసిసి అధికార ప్రతినిధిగా,వేమూరు నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన కమిటీల ఎంపికలో భాగంగా తాడికొండ వెంకటేశ్వరరావును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ను తాడికొండ వెంక టేశ్వరరావు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా తాడికొండ మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి ఆవిధంగా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు.తన నియామకాన్ని కృషిచేసిన పలువురు పార్టీ నాయకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పవన్ కళ్యాణ్ దీక్షకు సంఘీభావం తెలిపిన బాపట్ల జనసేన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:  బాపట్ల నియోజకవర్గం బాపట్ల పాత బస్టాండ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆల యం నందు తిరుమల లోని శ్రీవారి లడ్డు ప్రసాదంలో జరిగిన అవినీతికి చింతిస్తూ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చేప ట్టినటువంటి 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం తెలుపుతూ బాపట్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో  జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెం కట శివన్నారాయణ, కొట్ర రామకృష్ణ, గంటా నాగమల్లే శ్వరరావు, విష్ణు మొలకల చంద్రమోహన్,పడమటి ధర్మారావు, చిల్ల సత్యనారాయణ, సంఘీభావ దీక్ష చేపట్టడం జరిగింది. ఈ దీక్ష కార్యక్రమానికి  బాపట్ల పట్టణ జనసేన నాయకులు షేక్ కరీముల్లా, షేక్ మున్న సయ్యద్, కె ఆర్ కె నాయుడు, రవికుమార్ పిట్టల వానిపాలెం మండల జనసేన అధ్యక్షులు హుస్సేన్ బేగ్( దా దా), అన్సారి, షేక్ అహ్మద్ రఫీ,చల్లపల్లి ఏసోబు ఉమ్మడి జిల్లా కర్లపాలెం జనసేన పార్టీ లీగల్ సెల్ జిడుగు విజయ మాధురి, దమ్మన్న వారి పాలెం గ్రామ సర్పంచ్ గుర్రపుశాల వెంకటేశ్వరరావు (జగ్గయ్య) జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మొక్కలు నాటిన టీడీపీ నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సీతారాంపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి  స్కూల్ చైర్మన్ పి.నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో స్కూలు ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటడం జరిగినది. ఈ  సందర్భంగా వెంక టేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వంద రోజుల్లోనే అభివృ ద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఏకైక డైనమిక్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అని విజయవాడ వరదల్లో మునిగిపోతుంటే ఎనిమిది రోజులు కలెక్టర్ ఆఫీస్‌లో ఉంటూ 75 సంవత్సరాల వయసులో వరద బాధితులకు అం డగా ఉండి వారి ఆకలి బాధను తీర్చారన్నారు. కార్య క్రమంలో  ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యా యుని ఉపా ధ్యా యులు, సచివాలయ సిబ్బంది, గ్రామ తెలు గుదేశం పార్టీ నాయకులు కనకరాజు, జిలాని, మురళి రెడ్డి, మస్తాన్, సుబ్బ య్య, గంగాధర్, దేవవరం, పాపబత్తిని రవితేజ, వెంకటేశ్వర్లు, ఎలిమెంటరీ స్కూల్ చైర్మన్ డేగా వెంకటకృష్ణ, ఎస్సీ కాలనీ స్కూల్ చైర్మన్ కళ్ళు శేఖర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆటో నగర్‌పై నిఘా ఉంచాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన మార్కాపురం డివైఎస్పీ యు.నాగరాజు, సీఐ సుబ్బారావులను మార్కాపురం ఆటోనగర్ యూనియన్ నాయకులు గురువారం గౌరవపూర్వకంగా కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఆటోనగర్లో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని పోలీసు పర్యవేక్షణ ,గస్తి లేకపోవడంతో నిలిపి ఉన్న వాహనాల లోని సామాన్లు టైర్లు దొంగిలించడంతోపాటు మూసి ఉన్న షాపులలో దోపిడీ జరుగుతుందని ఇప్పటికే ఇలాంటి సంఘటనలు అనేకం జరిగి ఉన్నాయని వారు డివైఎస్పి సీఐల కు తెలిపారు.  కార్యక్రమంలో ఆటోన గర్ యూనియన్ అధ్యక్షులు ఎంఆర్‌కే బాషా వైస్ ప్రెసిడెంట్  సయ్యద్‌వలి,కోశాధికారిబద్రి, సభ్యులు మస్తాన్వలిలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేలు పార్టీలో చేరికతో జనసేన బలోపేతం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గత 2019-24 వరకు రాష్ట్ర అసెంబ్లీలో పనిచేసిన ప్రస్తుత మాజీ ఎమ్మెల్యేలు జనసేన పార్టీలో చేరటం అభినందనీయమని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధబ్రహ్మం అన్నారు. గురువారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ వైసిపి మాజీ ఎమ్మెల్యేలు జనసేనలో చేరటం హర్షించదగ్గ విషయం అన్నారు.బాలినేని శ్రీనివాసరెడ్డి(ఒంగోలు),సామినేని ఉదయభాను  (జగ్గయ్యపేట),కిలారి రోశయ్య (పొన్నూరు)లు ముగ్గురు పార్టీలో చేరటమే కాక,వీరితోపాటు వీరి వెంట భారీగా తరలివచ్చిన కార్యకర్తలు సైతం జనసేన తీర్థం పుచ్చుకోవటం పార్టీ బలో పేతానికి నాంది వాచకమని అనురాధ బ్రహ్మం ఆశాభావం వ్యక్తపరిచారు.

## దశదిన కర్మలో ఎమ్మెల్యే



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు లింగసముద్రం మండలం పెంట్రాల పంచాయతీ చాగంవారి పాలెం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకుడు చిరు మామిళ్ల మాల్యాద్రి తల్లి లక్ష్మమ్మ దశదినకర్మకు హాజరై గురువారం నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాదాల లక్ష్మీనర సింహం, మద్దెల రామారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, టిడిపి నాయకులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు, కిలారి కొండ య్య, చాగం హజరత్తయ్య, బాసం మాలకొండయ్య, మద్దెల కోటేశ్వరరావు హాజరయ్యారు.

# జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలు






పామూరు, మేజర్‌న్యూస్: గత ఐదేళ్లలో వైయస్ జగన్ తన అసమర్థ పాలనలో స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ను రుణాంధ్రప్రదేశ్‌గా మార్చారని తెలుగు దేశంపార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు అధికారులతో కలిసి వంద రోజులలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసి స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నారా చంద్రబాబు పైనే నమ్మకాలు పెట్టుకొని ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడును గెలి పించారన్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం పనిచేస్తున్నారన్నారు. ఇప్పటికే పలు పథకాలు అమలు చేశారని మిగిలిన వాటిని త్వరలో అమలు చేస్తారన్నారు. పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డి, టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, గుంటుపల్లి శ్రీనివాసులు, తిరివీధి జనార్ధన్, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, దయుండే శివ శకర్, షేక్ హాజీ గౌస్, కోటపాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు, ఉప్పలపాటి హరిబాబు, దేవరపు మాల్యాద్రి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం అందుబాటులో ఉంటా: కమిషనర్ రవీంద్ర



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పురప్రజానీకానికి నిరంతరం అందు బాటులో ఉంటానని కమిషనర్ డి.రవీంద్ర అన్నారు. గురువారం సాయం త్రం అద్దంకిపురపాలక కమిషనర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ పురపాలక కమిషనర్ గా నూజివీడు, వినుకొండ, తెనాలి, చిలకలూరిపేట, నరసరావుపేట, మార్కాపురంలో పని చేసిన అనుభవం ఉందన్నారు. ఒంగోలు నగరపాలక సంస్థలో సహాయ కమిషనర్ గా పనిచేస్తూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో అద్దంకి పురపాలక సంఘానికి వచ్చినట్లు చెప్పారు. స్థానిక సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తామన్నారు. నూతన కమిషనర్‌కు మేనేజరు శ్రీదేవి, ఆర్ఐ అర్జునరావు తదితరులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.

# సాయుధ పోరాట నిప్పుకణిక "ఐలమ్మ"

## అద్దంకిలో చిట్యాల ఐలమ్మ 129వ జయంతి వేడుకలు



అద్దంకి మేజర్‌న్యూస్: సాయుధ పోరాట నిప్పుకణిక, మహిళా చైతన్యానికి ప్రతీక చిట్యాల ఐలమ్మ అని అద్దంకి మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 129జయంతి కార్యక్రమాన్ని మెయిన్ రోడ్డులో నిర్వహించారు. ముందుగా అద్దంకి మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఐలమ్మ జయంతి జరుపుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు, పోరాడితే పాయేదేముంది బానిస సంకెళ్ళుతప్ప అనే సిద్దాంతంతో అనేక పోరాటాలు జరిపిందన్నారు. ఆమెను గుర్తు చేసుకుంటూ ఈనాటి తెలంగాణ ప్రభుత్వము హైదరాబాదులో ఒక యూనివర్సిటీకి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయముగా పేరు పెట్టడం గర్వించదగిన విషయము అన్నారు, ఐక్య వేదిక అద్యక్షులు జ్యోతి రమేష్ మాట్లాడుతూ ఐలమ్మ ఆనాడు రజాకర్లకు ఎదురొడ్డి అనేక పోరాటాలు చేసి ఎందరికో మార్గదర్శకురాలిగా నిలచిందన్నారు. కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చెన్నుపాటి రామాంజనేయులు, అన్నమనేని వెంకట రావు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, మన్నం త్రిమూర్తులు, కృష్ణ , పవన్, ఐక్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు టి.ఆర్.ఆర్ కళాశాల విరాళం అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.123060లను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును కలిసి గురువారం అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవి కుమార్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ముందుంటుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నిమాపక కేంద్ర స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కంబాలపాడు గ్రామ సర్వేనెంబర్ 172/1 దాఖలాలో 1.50 ఎకరాల భూమిని అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు కేటాయించారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ కృష్ణ , కనిగిరి ఆర్డీవో జాన్ ఎరివిన్ లు పరిశీలించారు. ఆ ప్రదేశంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు తీసుకోవాల్సిన పలు సూచనలు, సలహాలను వారు అధికారులకు వివరించారు. వారి వెంట తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, ఫైర్ సిబ్బంది, మండల సర్వేయర్, ఇంచార్జ్ ఆర్ ఐ కిలారి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# మాగుంట పార్వతమ్మకి బెల్లం సత్యనారాయణ ఘన నివాళి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మాజీ పార్లమెంటు సభ్యురాలు మాగుంట పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు అయితే గురువారం నెల్లూరులోని మాగుంట స్వగ్రామంలో కీ.శే మాగుంట పార్వతమ్మ మృతదేహానికి ప్రకాశం జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ బెల్లం సత్యనారాయణ పూలమాలు వేసి నివాళులు అర్పించారు.



# 1437 పొగాకు బేళ్లు కొనుగోలు



కొండేపి, మేజర్‌న్యూస్: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర రూ.279.69లు పలికిందని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు గ్రామాలకు చెందిన రైతులు 1701 ఒక బేళ్లను వేలానికి తీసుకొని రాగా అందులో 1437బేళ్లు కొనుగోలు అయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 264 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.358లు, కనిష్ట ధర కేజీ రూ.169లు, సరాసరి ధర రూ.279.69లు, వేలంలో 13కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజుపాలెంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని రాజుపాలెంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ చంద్ర శేఖర్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు డేగా ఏడుకొండలు ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, మేస్త్రి యోగి, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతోనే బంగారు భవిష్యత్



తాళ్లూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదిగి నలుగురికీ ఆదర్శంగా ఉంటాలని ఎస్ఐ ఎస్.మల్లికార్జున రావు పేర్కొన్నారు. గురువారం వి.కే.జి హైస్కూలు విద్యార్థులకు బాల్యంలో ఎలా నడుచుకోవాలో అవగాహన కల్పించారు. చదువుకునే సమయంలో పక్కదోవ పడితే ఎదుర్కొనే ఇబ్బందుల గురించి తెలియజేశారు. మంచి లక్షణాలు అలవరుచుకుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుక రావాలని విద్యార్థులకు హితబోధ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన

కురిచేడు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కురిచేడు వ్యవసాయ అధికారి పి.మధుబాబు అధ్యక్షతన సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో స్పెషల్ కమిషనర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏపీ గుంటూరు వారు సూచనల మేరకు స్థానిక వ్యవసాయ అధికారి మధుబాబు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం 2005 విధి విధానాలు ఉపయోగాలు గురించి వివరించడం జరుగుతుందన్నారు.

# ఆర్‌డబ్ల్యూఇఇగా బాధ్యతలు చేపట్టిన సురేష్‌బాబు



పొదిలి, మేజర్‌న్యూస్: ఆర్డబ్ల్యూఎస్ ఇ ఇ గా ఎం సురేష్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇప్పటివరకు ఇఇగా బాధ్యతలు నిర్వహించిన కే మురళీధర్ రావు అనంతపురంకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అమలాపురంలో ఇఇ గా పని చేసిన ఏం సురేష్‌బాబు ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇఇగా బాధ్యతలు చేపట్టిన ఎం సురేష్ బాబును సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.





# మాగుంట పార్వతమ్మకు కన్నీటి వీడ్కోలు

## నెల్లూరులో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

## ఘన నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాగుంట పార్వతమ్మకు కన్నీటి వీడ్కోలు పలికారు. నెల్లూరులో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. పార్వతమ్మ చివరి చూపు కోసం ప్రజా ప్రతి నిధులు, ప్రముఖులు విచ్చేసి ఘన నివాళులర్పించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి పట్ల సానుభూతిని తెలియజేశారు.

ప్రకాశం జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోల బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్‌విజయ కుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ఉగ్ర నర సింహారెడ్డి, దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు, చీరాల మాజీ ఎమ్మెల్యేలు కరణం బల రామకృష్ణమూర్తి, మహిళా కమిషన్ రాష్ట్ర మాజీ ఛైర్మన్ నన్నపునేని రాజకుమారి, సభ్యురాలు తమ్మినేని రమాదేవి, జిల్లాముఖ్యనేతలు, అభిమానులు పెద్దయెత్తున పాల్గొని ఘన నివాళులర్పించారు.





# దామచర్ల సత్యకు డాక్టర్ హర్షప్రీతం అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్‌గా నియ మితులైన దామచర్ల సత్యకు ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో ఎన్.ఎస్.ఎస్. సమన్వయ కర్త డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ అభినందనలు తెలియజేశారు. పదవీ రావడంపై ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇద్దరు కలిసి చదువుకున్న కాలేజీ రోజులను గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలో మంచి పదవులను పొందాలని తాము భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆంక్షించారు.



# సిఎం చంద్రబాబును కలసిన బొద్దులూరి

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు కలిశారు.

అమరావతిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తాం

## బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రి స్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: విద్యార్థులు భవిష్యత్ దృష్ట్యా మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ, వృద్ధులు, వికలాంగులు, సచివాలయ వాలంటరీ వ్యవస్థల శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గురువారం స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో అక్టోబర్ నెల నుండి నూతనంగా ప్రారంభించబోయే ఐఐటీ, నీట్ శిక్షణ కార్యక్రమాలతో పాటు డిగ్రీ కళాశాలకు అవసరమైన మౌలిక వసతులను సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభా వంతులు, దివ్యాంగులు సంక్షేమం, సచివాలయం శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఏ.పీ.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఐ.ఈ.ఎస్ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్, కలెక్టర్ తమీమ్ అన్సారీయాతో ఆయన కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, సమస్యలు పై ఆరా తీశారు. ఐఐటి నీట్ శిక్షణకు అవసరమైన తరగతి గదుల లభ్యతపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనిపై ప్రిన్సిపాల్ స్పందిస్తూ ప్రస్తుతం 10 గదులు ఖాళీగా ఉన్నాయని వీటిని వినియోగించుకోవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఈ సంవత్సరం 80 మందికి ఐఐటి,నీట్ శిక్షణ ఇస్తామని,




అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరం నుండి 160 మందికి శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇందుకోసం ప్రస్తుత భవనాలను వాడుకుంటామని, అవసరమైన అదనపు టాయిలెట్లను నిర్మిస్తామని తెలిపారు.ఈ ప్రాంగణంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా సింగరాయకొండలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేయడానికి గత నెలలో జరిగిన బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ సమావేశంలో ఆమోదం లభించిందన్నారు. పాఠశాలలో అవసరమైన ఇద్దరు వంట మనుషులను తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. పారిశుద్ధ్య పనులకు అవసరమైన మిషన్లను కొనుగోలు చేయడానికి టెండర్లు పిలిచినట్లు ఆయన తెలిపారు.అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి స్వామి, రాష్ట్ర కార్యదర్శి, కలెక్టర్ భోజనం చేశారు. భోజనం నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ జయ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మా నాయక్, ఈఈ భాస్కర్ బాబు, డి.ఈ జగన్, ప్రిన్సిపాల్ కె.రమాదేవి పాల్గొన్నారు. అనంతరం పాకల సముద్ర తీర ప్రాంతాన్ని మంత్రి స్వామి, కలెక్టర్, రాష్ట్రకార్యదర్శి సందర్శించారు. బీచ్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని, మత్స్యకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా కొబ్బరి చెట్లు, పామాయిల్ చెట్లు నాటించాలని ప్రసన్నకుమార్ సూచించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా తీర ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తామని కలెక్టర్ సూచించారు. వీరి వెంట ఎంపీడీవో బి.వి.నరసింహమూర్తి, తహసిల్దార్ రవి కుమార్, పలువురు మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార లోపం నివారిద్దాం - ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం




## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి

కనిగిరి, మేజర్‌న్యూస్: పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో దోహద పడుతుందని రాష్ట్ర బాలల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు .గురువారం కనిగిరి డివిజన్ కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం నందు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, సీడీపీఓ సరోజినీ ఆధ్వర్యంలో ఆర్‌డిఓ జాన్ ఇర్విన్ అధ్యక్షతన పౌష్టికాహార మాసోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు బత్తుల పద్మావతి మాట్లా డుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2018వ సంవత్సరంలో రాజస్థాన్‌లో ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించారని, అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరుపుకుంటున్న పౌష్టికాహార మాసో త్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్యం అంగన్వాడి కేంద్రాల్లో ప్రారంభమవుతుందని, పిల్లలకి చక్కని ప్రవర్తనతో కూడిన నడవడికను నేర్పించాలని అదేవిధంగా పౌష్టికాహారంతో కూడిన ఆహారం అందిస్తూ వారి మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడాలని చెప్పారు. బాలికలు క్రాఫ్ట్‌తో వివిధ వస్తువులను పరిశీలించి పిల్లలను అభినదించారు. కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎమ్ఈఓ సంఘం జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి, విద్యాలయం ప్రిన్సిపాల్ సయ్యద్ హసీనా బేగం, కనిగిరి మండల ఎమ్ఈఓ నారాయణ రెడ్డి, ఐటిసి ప్రధమ్ కోఆర్డినేటర్ వెంకట లక్ష్మి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధృవ ప్రాంతాలు (పోలార్ రీజియన్స్)

- ఉత్తరార్ధగోళంలో ఖండాలకు ఉత్తరం వైపున ఉండే ప్రాంతాలను ధృవప్రాంతాలు అంటారు.
- ఉత్తరార్ధగోళంలో $66^1/_2{}^0$-$90^0$ అక్షాంశాల మధ్య ఉండే ప్రాంతంను ధృవప్రాంతంగా పిలుస్తారు.
- ఈ ధృవప్రాంతాన్నే 'టండ్రా' ప్రాంతంగా పిలుస్తారు.
- టండ్రా అనగా చాలా చలిగా ఉండే ప్రాంతం /మంచుతో కప్పబడిన ప్రాంతం.

ఈ ప్రాంతంలో 2 కాలాలు కలవు.

1. చలికాలం : నవంబరు, డిసెంబరు, జనవరి
2. వేసవి కాలం : మే, జూన్, జులై

- ఆకాశంలో సూర్యుడు కనిపించని నెలలు : నవంబరు, డిసెంబరు, జనవరి
- ఈ కాలంలో ఈ ప్రాంతంలో నివసించే పక్షులు, జంతువులు వేరే ప్రాంతాలకి వలస వెళ్తాయి. ఈ ప్రాంతమంతా పూర్తిగా మంచుతో కప్పబడి ఉంటుంది.
- వేసవికాలం నెలలు : మే, జూన్, జులై
- ఆకాశంలో సూర్యుడు నిరంతరం ప్రకాశిస్తూ ఉండే నెలలు - మే, జూన్, జులై
- ఈ కాలంలో, ఈ ప్రాంతంలోని మంచు కరిగి చిన్న చిన్న పాయలు/నదులు గుండా సముద్రానికి చేరుతుంది.
- సముద్రంలో తేలియాడే మంచుగడ్డలను ఐస్‌బర్గ్ అంటారు.
- ఈ ప్రాంతంలో పాకుడు జాతికి చెందిన చిన్నచిన్న పూల మొక్కలు : బటర్‌కఫ్, వయోలిల్లీ, లిల్లీ, నాచు, చెన్
- ఈ ప్రాంతంలోని నేల సంవత్సరం పొడవునా గట్టిరాయి వలే మంచుతో గడ్డకట్టబడి ఉండటాన్ని ఫర్మాప్రాస్ట్‌గా పిలుస్తారు.
- 66 1/20 అక్షాంశం వద్ద సూర్యుడు ఉండి నిరంతరం ప్రకాశిస్తూ ఉండటంను దిగ్మండలం/క్షితిజంగా పిలుస్తారు.
- ఎస్కిమోలు : ఎస్కిమో అనగా మంచుబూట్ల వ్యక్తి.
- వీరి ప్రారంభ నివాస ప్రాంతం : సైబీరియా
- 5000 సం.ల క్రితం వీరు బేరింగ్ (ఆర్కిటిక్, పసిఫిక్ మహాసముద్రాలను కలుపుతుంది) జలసంధిని దాటుకొని అలాస్కా (ఉత్తర అమెరికా ఖండం) కెనడా, గ్రీన్‌లాండ్ ప్రాంతాలలో స్థిరనివాసాలను ఏర్పాటు చేసుకున్నారు.
- ఎస్కిమో జనాభాః అలాస్కా - 30,000, కెనడా-22,500, గ్రీన్‌లాండ్ - 43,000, సైబీరియా-2,000
- తెగలు 2 కలవు. 1. ఇన్యుయిట్, 2. యూపిక్.
- ఇన్సుయిట్ అనగా ప్రజలు (లేక) మూలవాసి (లేక) అసలు ప్రజలు
- ఇన్యుయిట్ తెగకు చెందిన ప్రజలు ఎక్కువగా కలరు.
- వీరు మాట్లాడే భాషలు (3) కలవు. 1. అల్యూయిట్ (2) ఇన్యుపిక్ (ఎక్కువగా మాట్లాడే భాష) 3) యూపిక్
- ఇన్యుపిక్ భాషను అత్యధిక ప్రజలు మాట్లాడతారు.
- జీవన విధానం : వీరి ప్రధానవృత్తి : వేట, చేపలు పట్టడం
- వేటలో భాగంగా వేటాడే జంతువులు కారిబో, సీల్
- కారిబో జంతువు దుప్పిని పోలి ఉంటుంది.
- సీల్ జంతువు వేట కొరకు ఉపయోగించే ఆయుధం హర్పూన్
- 100 మంది సభ్యులు ఒక బృందంగా ఏర్పడి కారిబోలను వేటాడతారు.
- సీల్ జంతువుల వేట కొరకు ఉపయోగించే పడవలు కయాక్
- 10-12 మంది సభ్యులు ఒక బృందముగ ఏర్పడి సీల్ జంతువులను వేటాడతారు.
- వీరు ఉమియాక్స్ అనే పడవలపై ప్రయాణించి చేపలను వేటాడతారు.
- వీరు ప్రధాన ఆహారం మాంసం, చేపలు, కొవ్వు పదార్థాలు.
- 500 కంటే ఎక్కువ జనాభా కలిగిన గ్రామాలు ఉత్తర అలాస్కాలో కలవు.
- 25-45 మంది సభ్యులు ఒక బృందంగా ఏర్పడి బృందాలు బృందాలుగా బాపిన్, గ్రీన్‌లాండ్ ప్రాంతాల్లో ఎక్కువగా నివసిస్తున్నారు.
- ఎస్కిమోల నివాసప్రాంతాలను ఇగ్లూ అంటారు.
- ఇగ్లూ అనగా ఆశ్రయం
- వేసవి కాలంలో ప్రతి ఎస్కిమో బృందము జంతు చర్మాలతో పెద్ద పెద్ద గుడారలను నిర్మిస్తారు.

ధృవ ప్రాంతాలు

**1. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) - టండ్రా ప్రాంతంలో చాలా తక్కువ సూర్యకాంతి పడుతుంది.

కారణం (ఆర్) - ధృవ ప్రాంతాలలో అనేక నెలలపాటు వరుసగా పగలు, రాత్రుళ్ళు ఉంటాయి.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**2. క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. ఎస్కిమోలు వేసవికాలంలో | ఎ. ఉమియాక్స్ |
| 2. ఎస్కిమోలు శీతాకాలంలో | బి. స్లెడ్జ్ |
| 3. ఎస్కిమోలు మంచుబళ్ళు జంతువులు, చేపలు | సి. సీల్ |
| 4. ఎస్కిమోలు పడవలు | డి. కారిబో (దుప్పి) |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**3. మంచు ఎడారి ఓడ అని ఏ జంతువును పిలుస్తారు?**

1. ఒంటె 2. ధృవ ఎలుగుబంటి
3. ధృవపు జింక 4. ధృవపు నక్క

**4. టండ్రా మండలం ఏఏ అక్షాంశాల మధ్య విస్తరించి ఉంది?**

1. ఉత్తరార్ధగోళంలో $66\,^1/_2{}^0$ అక్షాంశానికి ఎగువున ఉన్న ప్రాంతం.
2. దక్షిణార్ధగోళంలో $50^0$ నుండి $60^0$ అక్షాంశాల మధ్య
3. భూమధ్యరేఖకి ఇరువైపుల ఉన్న ప్రాంతం.
4. దక్షిణార్ధగోళంలోని ధృవప్రాంతం.

**5. క్రింది వానిలో ఎస్కిమో భాషలు గుర్తించుము.**

ఎ. అల్యూయిట్ బి. యుపిక్ సి. ఇన్యుపిక్

1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. ఎ మరియు సి 4.ఎ,బి మరియు సి

**6. పర్కాలు అంటే ఏమిటి?**

1. టండ్రా ప్రాంత ప్రజలు ఉపయోగించే పడవలు
2. ఎస్కిమోలు ధరించే ప్యాంట్లు, తలను కప్పే టోపీ ఉండే కోట్లు
3. టండ్రా ప్రాంత ప్రజలు నివసించే గృహాలు
4. టండ్రా ప్రాంతంలో నివసించే ఒక తెగవారు

**7. టండ్రా అంటే ఏమిటి?**

1. నిస్సారమైన భూములు లేదా శీతల ఎడారులు
2. శీతాకాలం, వేసవికాలం సమానంగా గల ప్రాంతాలు.
3. చాలా చలిగా ఉండే ప్రాంతం / మంచుభూమి



## క్రీడాకారులకు టీ షర్ట్‌లు అందచేసిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: క్రీడాకారులకు టీ షర్ట్‌లు దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అందచేశారు. దర్శిలోని గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద ఈదర గ్రామానికి చెందిన హైస్కూల్‌లోని కబాడీ, ఖోఖో స్పోర్ట్స్ విద్యార్థిని, విద్యార్థులకు టి-షర్ట్స్‌ను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అందచేశారు. ఈ టీ షర్ట్స్‌లను సీదా సుబ్బారావు జ్ఞాపకార్థం గురు సైకిల్ షాప్ ఈదర జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు సీదా రామకృష్ణ అందచేశారు.

## బదిలీపై వెళుతున్న అధికారులకు సన్మానం



కనిగిరి, మేజర్‌న్యూస్: ఫారెస్ట్ రేంజర్‌గా విధులు నిర్వహిస్తున్న రామిరెడ్డి, సబ్ రిజిస్టార్ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రవిలు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి యూనిట్ ఆధ్వర్యంలో గురువారం ఇరువురిని శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విధులు పట్ల అంకితభావంతో నిస్వార్ధంగా, నిజాయితీగా పని చేసారని అన్నారు. సంఘం అభివృద్ధికి ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా వారి సేవలను సంఘానికి కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మండ్రు రమేష్ బాబు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వైస్ ప్రెసిడెంట్ గోపినాథ్, జాయింట్ సెక్రటరీ మస్తాన్‌వలి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ, ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మకు ఘన నివాళులు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: నెల్లూరు మాజీ, ఎంపీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ భౌతిక కాయాన్ని గురువారం కంభం మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులరెడ్డి, రేగడిపల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్ రెడ్డిలు సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఒంగోలు ఎంపీ ఎం శ్రీనివాసరెడ్డి, కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. బౌతికకాయానికి నివాళులు అర్పించిన వారిలో వైసీపీ మండలపార్టీ కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి , వైసీపీ జిల్లా సేవాదళ్ కార్యదర్శి మందలపు శ్రీనివాసులు రెడ్డి ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టీడిపి మహిళా నాయకురాలు కరీమున్నీసా మృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 9వ వార్డుకు చెందిన టిడిపి మహిళా నాయకురాలు, మానవతా సంస్థ డైరెక్టర్ షేక్ కరీమున్నీసా గురువారం మృతి చెందారు. బుధవారం కరీమున్నీసా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురికావడంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరులోని ఓ ప్రయివేటు వైద్యశాలకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆమె గురువారం కన్నుమూశారు. కరీమున్నీసా మృతి పట్ల ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సంతాపం తెలిపారు.

# బహుజన ఉద్యమాలకు ఊపిరి పోసిన పెనుమాల సుబ్బారావు

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా, రేపల్లె ప్రాంతంలో బహుజన కార్మిక వర్గాల హక్కుల కోసం పోరాటాలు చేస్తూ రేపల్లె ప్రాం తంలో ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసినటువంటి వ్యక్తి పెనుమాల సుబ్బారావు నేడు మన మధ్య లేకపో యినప్పటికీ ఆయన పోరాట స్ఫూర్తి మరువలేనిదని జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రేపల్లె అసెంబ్లీ ఇన్చార్జి దోవా రమేష్ రాంజీ కొనియాడారు. గురువారం రేపల్లె పట్టణం ఉప్పుడి రోడ్డు 13వ వార్డులో పెనుమాల సుబ్బారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ 1994లో మాన్యశ్రీ కాన్షిరాం బహుజన రాజకీయ సిద్ధాంతానికి ఆకర్షితుడై బహుజన సమాజ్ పార్టీలో అనేక సంవత్సరాలు కొనసాగిన పిదప 2022 వ సంవత్సరంలో మాజీ



న్యాయమూర్తి హైకోర్టు ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ స్థాపించినటువంటి జై భీమ్ రావు భారత్ పార్టీ ఈ రాష్ట్రంలో అణగారిన వర్గాలపై జరుగుతున్నటువంటి దాడులు, హత్యకాండలపై వెలుగెత్తి పోరాటం చేస్తున్నటువంటి విధానాలు నచ్చి బీఎస్పి కి రాజీనామా చేసి జై భీమ్ రావు భారత్ పార్టీలో చేరినారని, పెనుమాల సుబ్బారావు యొక్క ఉద్యమ అనుభవాన్ని పరిగణలోనికి తీసుకున్నటువంటి పార్టీ అధినాయకత్వం తక్కువ కాలంలోనే పెనుమాల సుబ్బారావుకు బాపట్ల పార్లమెంటు ఇన్చార్జిగాను, పార్టీ క్రమశిక్షణ కమిటీ లోను సభ్యులుగా నియమించడం జరిగిందని గుర్తు చేశారు. పెనుమాల సుబ్బారావు చిత్రపటానికి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతారులంక శివ వెంకటేశ్వరరావు, రేపల్లె మండల కన్వీనర్ కర్రా బాబురావు, కుటుంబ సభ్యులు పెనుమాల క్రాంతి కిరణ్, దాసరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. పెనుమాల సుబ్బారావు ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని ఆయన కుటుంబ సభ్యులు 13వ వార్డులోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.

## యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ చెక్కు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నపునాయునిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు టి.చెంచురెడ్డి మృతిచెందడంతో 1,50,000 రూపాయల యుటిఎఫ్ కుటుంబసంక్షేమ చెక్కును మృతిచెందిన ఉపాధ్యాయుని కుమారునికి అందజేశారు. గురువారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంవద్ద ఎంఇఓ జె.ప్రసాదరావు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం వరంలాంటిదని ఉపాధ్యాయులు ముప్పై రూపాయలు చెల్లించి ఒకలక్ష యాభైవేల రూపాయలు మరణాంతరం పొందవచ్చని వీలైనంత మంది ఉపాధ్యాయులు యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం సభ్యులుగా చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇల్లు నిర్మాణ పనులు వేగవంతం చేపట్టాలి: ఇంజనీరింగ్ అసిస్టెంట్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశం మనకు గురువారం 'మన ఇల్లు మన గౌరవం' అనే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో లబ్బిదాలతో ముఖాముఖి కార్యక్రమంపై అవగాహన కల్పించినట్టు వావిలేటిపాడు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ తెలిపారు. ప్రభుత్వం రూ.1,80,000తో ఇళ్ల నిర్మాణ కొరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. లబ్ధి దారులు త్వరగా ఈ నిర్మాణ పనులు చేపట్టాలని ఆయ న తెలిపారు. వీరితో పాటు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## శిద్ధా హనుమంతరావుకు సత్కారం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రముఖ వ్యాపారవేత్త, విద్యావేత్త, దాత సిద్ధా హనుమంతరావు మూడు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి సంతనూతలపాడు మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నందు పాడైపోయిన కిటికీలు, తలుపులు స్థానంలో కొత్త కిటికీలు, తలుపులు 50 కుర్చీలు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో శిద్ధా హనుమంతరావును వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి డి.వెంకారెడ్డి, మాజీ సర్పంచ్ ఆర్.అంకారావు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఉమామహేశ్వరి, పి.స్వప్నరాజు, కె.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, సుధాకరరావు, ఎం.తిరుపతిరెడ్డి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## వెల్లటూరులో ఐలమ్మ జయంతి వేడుక

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామం రజకుల రామాలయం నందు రజక సంఘం వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు పోతార్లంక రాజేష్ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల,పూలు సమర్పించి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అయినంపూడి నాగేశ్వరరావు, చందో లు రవికుమార్,సత్యనారాయణ మున్నంగి శివమణి, పోతార్లంక గోపికృష్ణ, గ్రామంలోని రజక సంఘస్తులు అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పామూరులో సీపీఐ రాజకీయ శిక్షణ తరగతులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పామూరులో జరుగుతున్న ప్రకాశం జిల్లా స్థాయి వర్క్ షాప్‌ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.శ్రీనివాస్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ భారత కమ్యునిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 27 న సిపిఐ నాయకులకు కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ తరగతులు రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. విశిష్ట అనుభవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ, పాఠ్య అంశాల బోధన నిర్వహించడం జరుగు



తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన పై జరుగు తున్న వైఫల్యాలను వివరించడం జరుగుతుందన్నారు. ఈ ఈకార్యక్రమానికి సిపిఐ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఖాసీం, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

రేపల్లే, మేజర్‌న్యూస్: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని రేపల్లె మండల విద్యాశాఖ అధికారి కే సురేష్ అన్నారు. గురువారం రేపల్లె 26 వార్డులోని మౌంట్ ఫోర్ట్ హైస్కూల్ నందు రేపల్లె నియోజకవర్గం బాలుర బాలికల అండర్ 14 ,17 సంవత్సరాల బాలుర బాలికల క్రీడల పోటీలు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ ఈనెల 23, 24 తేదీల్లో మండల స్థాయిలో బాలుర, బాలికలకు క్రీడల పోటీలు నిర్వహించడం జరిగిందని ఇందులో ప్రతిభ కనబరిచిన బాలురు బాలికలను ఎంపిక చేసి నియోజకవర్గ స్థాయిలో క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇందులో విజేత లై ప్రతిభ కనపరిచిన బాలబాలికలను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి పంపడం జరుగుతుందన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు



మౌంట్ ఫోర్ట్ హైస్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషిని ఎంఈఓ అభినందించారు. ఈ క్రీడల పోటీలకు కో-ఆర్డినేటర్‌గా ఎడ్ల రమేష్ బాబు, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మౌంట్ ఫోర్ట్ హై స్కూల్ డైరెక్టర్ బ్రదర్ కిరణ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 129జయంతి వేడుక

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య బిసి సంఘం మరియు రాష్ట్ర అధ్యక్షులు శొంటి నాగరాజు నాయకత్వంలో వేమూరు నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షులుగా భాద్యతలు నిర్వహిస్తున్న మురాల వాసుదేవ్ గౌడ్,నియోజక మహిళా అధ్యక్షురాలు యేమినిని నాగవేణిల అధ్యక్షతన చాకలి ఐలమ్మ 129 వ జయంతి కార్యక్రమాన్ని గురువారం అమృతలూరు మండలం కూచిపూడి గ్రామంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా మురాల వాసుదేవ్ గౌడ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన మొట్టమొదటి మహిళా ఉద్యమకారిణి వీరవనిత,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,



సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ అన్నారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ శొంఠి కామేశ్వరరావు,విఘ్నేష్,నాగరాజు, శ్రీను,సాంబయ్య తదితర బీసీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలి

కొండేపి, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి ప్రభుత్వ శాఖ నుంచి పౌరులకు కావలసిన సమాచారాన్ని తెలుసుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారి డి.విజయ్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం 2005లో పార్లమెంట్లో ఆమోదం జరిగిన తర్వాత 2009 నుంచి అమల్లో ఉందని అన్నారు. ప్రతి పౌరుడు ప్రభుత్వ యంత్రాంగం నుంచి కావాల్సిన సమాచారాన్ని పొందవచ్చునని, దీని ద్వారా అధికారం యంత్రాంగం పారదర్శకతో జవాబుదారీతనంతో పనిచేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. డిప్యూటీ తహసిల్దార్ సుజాత మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కొరకు దరఖాస్తు రుసుము గ్రామస్థాయిలో ఉచితంగా ఉంటుందని, మండల స్థాయి నందు ఐదు రూపాయలు జిల్లాస్థాయిలో పది రూపాయలు ఉంటుందని అన్నారు. రుసుమును చలానా ద్వారా చెల్లించి సమాచారం తెలుసుకొనుటకు వీలు కలుగుతుందని అన్నారు. సెక్షన్ 5(1) ప్రకారం ప్రతి దరఖాస్తుదారుడికి 30 రోజుల్లో సమాచారం ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలి



కర్లపాలెం, మేజర్ న్యూస్.విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని ఎం వి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తడికమల్ల విజయకుమార్ అన్నారు.కర్లపాలెం ఎం వి ఆర్ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ, మూడవ సంవత్సర విద్యార్థులు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తడికమల్ల విజయకుమార్ , పికేఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి జి నాయుడు రెడ్డి, వరప్రసాద్, ఆనంద్ ,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఉన్న కడియాల యానాదయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మద్దిపాడు ఎస్సై. శివరామయ్య ముఖ్య అతిథిగా పాల్గొని సమాజంలో జరుగుతున్న సమస్యల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్ వంటి అంశాల వలన కలుగు ఇబ్బందులను గురించి తెలిపారు. సోషల్ మీడియా వలన కలిగే అనర్ధాలను, సైబర్ క్రైమ్‌ల గురించి విద్యార్థులు తెలిపారు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, మాదకద్రవ్యాల వలన జరిగే నష్టాలను కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివుకోవలన్నారు. కార్యక్రమంలో మద్దిపాడు గ్రామ సచివాలయ మహిళా పోలీస్ సుజాత కళాశాల విద్యార్థిని విద్యార్థు లతో పాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.